


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 03-02-2024 సంపుటి : 06 సంచిక : 146 పేజీలు : 8 వెల : రూ 3-00

# సభా సమరానికి కసరత్తు




విజయవాడ, ఫిబ్రవరి 2, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో?ఈసారి పూర్తిస్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.తాజాగా ఏపీ మంత్రివర్గం కూడా భేటీ అయింది. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో? ఉద్యోగాల భర్తీకి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు రెండేళ్లపాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీ డీఎస్సీతో పాటు మరిన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అటవీ శాఖలో 689 పోస్టులు భర్తీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.న్యాయవాదుల సంక్షేమ చట్ట సవరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేచర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిస్కంలకు రూ.1500 కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి ఇవ్వాలని నిర్ణయించింది. డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనీని రద్దుకు అంగీకరించింది. సీఎం జగన్ కుటుంబ సభ్యుల భద్రతకు స్పెషల్ సెక్యూరిటీ కింద 25 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. పాఠశాల విద్యాశాఖలో పలు ఖాళీలను పదోన్నతి, బదిలీల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది.కేబినెట్ నిర్ణయాలను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మీడియాకు వివరించారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి రెండు వారాల పాటు వైఎస్ఆర్ చేయూత పథకం నాలుగో విడత నిధులు విడుదల చేస్తామన్నారు. వచ్చే వారంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఈ నోటిఫికేషన్ లో 6,100 పోస్టులు భర్తీ చేస్తామన్నారు.

## ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్‌తో ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల భేటీ..

హైదరాబాద్: ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. పార్టీ నాయకులు కేవీపీ రామచంద్రరావు, రఘువీరా రెడ్డి, జేడీ శీలంతో కలిసి ఢిల్లీలోని ఆయన నివాసానికి వెళ్లిన షర్మిల.. నేడు తాను చేయబోయే దీక్షకు హాజరు కావాలని ఆహ్వానించారు. తమ పోరాటానికి మద్దతుగా నిలవాని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుతోపాటు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో ధర్నా చేపట్టనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏపీ భవన్‌లో



షర్మిల దీక్ష కొనసాగనుంది. ఇందులో ఆమెతోపాటు ఏపీ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ ఠాకూర్, పార్టీ నాయకులు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఎన్సీపీ అధినేతను కలిశారు. ఏపీకి ప్రత్యేక హోదా విభజన హామీల అంశాన్ని, రాష్ట్రంలోని పరిస్థితులను పవార్ దృష్టికి తీసుకెళ్లారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన చట్టం, హామీల అమల వంటి అంశాలను ఎన్సీపీ తరఫున పార్లమెంట్‌లో లేవనెత్తాలని కోరారు. అనంతరం డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను కూడా కలిశారు.

## నాగోబా ఆలయంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ లోని నాగోబా ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, సీతక్క ప్రత్యేక పూజలు చేశారు. సిఎంకు ఎమ్మెల్యేలు వేద్మ బొజ్జు, ప్రేమ్ సాగర్ సీఎస్ శాంతకుమారి స్వాగతం పలికారు. కేస్లాపూర్ లో మహిళా సంఘాల సభ్యులతో సిఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. కేస్లాపూర్ స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సిఎం పరిశీలించారు.

## జిల్లాలో పలువురు బాధ్యతలు స్వీకరణ




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 02- సాధారణ ఎన్నికల లో అధికారుల బదిలీలు నేపథ్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో పలువురు జిల్లా అధికారులు. డివిజన్ అధికారులు బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు. అలాగే మున్సిపల్ కమిషనర్ గా నిరంజన్ రెడ్డి. నంద్యాల జిల్లా డీ ఆర్ ఓగా పద్మజ.నంద్యాలఆర్డీవోగాబాధ్యతలు చేపట్టిన మల్లికా ర్జునరెడ్డి. బాధ్యతలు స్వీకరించిన వెంటనే వీరికి పలువురు అధికారులు. నాయకులు. కాంట్రాక్టర్లు బోక్కేలతో. స్వీట్లతో స్వాగతం పలికారు.


## పెండింగ్ క్లెయిమ్ లను త్వరితగతిన పరిష్కరిస్తాం: జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు



విభారెన్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 02 భారత ఎన్నికల సంఘం సూచించిన తాజా ఆదేశాలను పరిగణలోనికి తీసుకొని పెండింగ్ క్లెయిమ్ లను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేశ్‌కుమార్ మీనాకు నివేదించారు.శుక్రవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ ఎన్నికల సన్నద్ధత, ఎలక్టోరల్ రోల్ ఫార్మ్ 6,7,8 ల పెండింగ్, పోలింగ్ కేంద్రాల సదుపాయాలు, భద్రత, వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, కౌంటింగ్ సెంటర్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులుతో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి పోరుకే కమలం...

విజయవాడ, ఫిబ్రవరి 2 సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. ఏపీలో బీజేపీ దూకుడు పెంచింది. పొత్తులతో సంబంధం లేకుండా ఎన్నికల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తూ ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాల దృష్ట్యా ఎన్నికల కథన రంగంలోకి వెళ్లకపోతే ఇబ్బందులు తప్పవని బీజేపీ జాతీయ నాయకత్వం ఆదేశాలతో ఎన్నికల క్యాంపెయిన్ ప్రారంభించబో తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంట్ సెగ్మెంట్స్ పరిధిలో ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించడంతో పాటు అభ్యర్థులతో సంబంధం లేకుండా ఎన్నికల క్యాంపెయిన్ చేసేలా బీజేపీ అడుగులు వేస్తోంది. ఇప్పటికే అన్ని పార్లమెంటరీ నియోజకవర్గ కేంద్రాల పరిధిలో నేతలను అందుబాటులో ఉండాలని ఆదేశించడంతో పాటు.. ప్రతి పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు వెళ్లాలని జాతీయ నాయకత్వం ఏపీ బీజేపీ నేతలను ఆదేశించింది. అందుకోసం 25 పార్లమెంట్ సెగ్మెంట్ల పరిధిలో ఉన్న ముఖ్యనేతలతో సమావేశాన్ని రెండు రోజుల పాటు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఆ పార్టీ నేత శివప్రకాష్.. ఉత్తరాది రాష్ట్రాల్లో అనుసరించిన వ్యూహాలను ఏపీలో అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని.. 10 ఏళ్లలో ఏపీలో చేసిన అభివృద్ధి అంశాలను ప్రజలకు వివరించేలా అడుగులు వేయాలని చెప్పారు.ఏపీలో ఎన్నికల కోసం పని చేయాలి తప్ప.. పొత్తుల గురించి ప్రస్తావన వద్దని అంటోంది బీజేపీ జాతీయ నాయకత్వం. ఇటీవల జరిగిన కార్యవర్గ సమావేశంలో సైతం ఏపీలో నెలకొన్న రాజకీయ పరిణామాల దృష్ట్యా, పొత్తుతో వెళ్లాలని నిర్ణయించినా.. ప్రస్తుతం ఈ విషయాన్ని ఎటూ తేల్చడం లేదు. ఇక పార్లమెంట్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో సైతం ఇదే అంశంపై చర్చకు వచ్చినా.. పొత్తులు, అభ్యర్థుల ఎంపిక జాతీయ నాయకత్వం చూసుకుంటుందని.. ప్రస్తుతం సమయం దగ్గర పడుతోంది కాబట్టి ఎన్నికల కోసం గ్రౌండ్ లెవల్‌లో పని చేయాలని ఆదేశించారు. పైగా ఎన్నికల క్యాంపెయిన్‌లో కూడా పొత్తుల ప్రస్తావన లేకుండా ప్రజల్లోకి వెళ్ళాలని.. అవసరమైతే జాతీయ నేతలు సైతం ఏపీలో ఎన్నికల క్యాంపెయిన్ కోసం వస్తారని రాష్ట్ర బీజేపీ నేతలకు సూచించింది జాతీయ నాయకత్వం.టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీ ప్రకటన కోసం ఎదురుచూపులు చూస్తుంటే.. కమలం పార్టీ మాత్రం ఒంటరిగానే తన ప్రయాణాన్ని ఏపీలో కొనసాగించాలని చూస్తోంది. ఇప్పటికే వైసీపీ ఎన్నికల మూడ్‌లోకి వెళ్ళిపోయింది. టీడీపీ ఒంటరిగా ఎన్నికల కోసం సభలు నిర్వహిస్తోంది. ఇక జనసేన సైతం రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. అయితే తామేమీ తక్కువ కాదన్న సంకేతాలు పంపేందుకు బీజేపీ నేరుగా పార్లమెంట్ సెగ్మెంట్లలో ఎన్నికల కార్యాలయాలను ప్రారంభిస్తోంది. వైసీపీ పొత్తులు లేకుండా వెళ్తామని ఇప్పటికే ప్రకటించినా, టీడీపీ-జనసేన పార్టీలకు మాత్రం బీజేపీ వేస్తున్న అడుగులు ఎలా ఉంటాయోనని ఆందోళన



పడుతున్నాయి. ఇప్పటికే పొత్తుల విషయంలో స్పష్టత లేదు. పైగా సీట్ల సర్దుబాటుపై ప్రకటన చేయాలన్నా కూడా బీజేపీ కోసం కొన్ని సీట్లు త్యాగాలు చేయాల్సి ఉంది. బీజేపీ, జనసేన పార్టీల బలాబలాలను బట్టి అసెంబ్లీ, పార్లమెంట్ సెగ్మెంట్స్ పరిధిలో కేటాయించాలి. కానీ బీజేపీ మాత్రం ఒంటరిగా ఇప్పుడు ఎన్నికల క్యాంపెయిన్ చేయడం రెండు పార్టీలకు తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇక వైసీపీ.. తమ అభ్యర్థులను మార్పులు చేర్పులు చేస్తూ దాదాపు ఆయా నియోజకవర్గాల పరిధిలో ఇన్‌చార్జులే అభ్యర్థులన్న సంకేతాలను పంపుతోంది. అయితే రాష్ట్ర బీజేపీ కేడర్ మాత్రం.. జాతీయ నాయకత్వం పొత్తుల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా.? అని ఎదురుచూస్తోంది. ఆ అంశంపై ఓ క్లారిటీ వచ్చాకే.. ఎవరికి ఎక్కడ కేటాయిస్తారన్న దానిపై ఓ అంచనాకు రావచ్చునని ఏపీ బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

# హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

## హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ: జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు శుక్రవారం సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇప్పటికే జార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున తిరిగి హైకోర్టునే ఆశ్రయించాలని సోరెన్‌కు సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద ప్రస్తుత పిటిషన్‌ను తాము విచారణకు స్వీకరించలేమని జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం హేమంత్ సోరెన్ న్యాయవాది కపిల్ సిబల్‌కు తెలిపింది. 226వ అధికరణ కింద సంబంధిత హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. పిటిషన్‌ను త్వరితంగా విచారించాలని హైకోర్టును కోరే హక్కు పిటిషనర్‌కు ఉందని జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. పిటిషన్‌ను త్వరితంగా విచారించాలని హైకోర్టుకు ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనానికి కపిల్ సిబల్ విన్నవించగా ఒక రాజ్యాంగపరమైన కోర్టును తాము నియంత్రించబోమని జస్టిస్ ఖకన్నా తెలిపారు. హైకోర్టును ఆశ్రయించకుండా నేరుగా సుప్రీంకోర్టుకు ఎందుకు వచ్చారని సిబల్‌ను జస్టిస్ ఖన్నా ప్రశ్నించారు .కోర్టులను ఎవరైనా ఆశ్రయించవ చ్చని, ఒక వ్యక్తిని తాము అనుమతిస్తే ప్రతి ఒక్కరూ నేరుగా సుప్రీంకోర్టుకే వస్తారన్ని పేర్కొన్నారు తాము ఈ విషయంలో జోక్యం చేసుకోబోమని జస్టిస్ ఖన్నా స్పష్టం చేశారు. జార్ఖండ్ ముఖ్యమం( తిగా రాజీనామా బుధవారం హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది.

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన వెరిఫై చేయండి :జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు



కర్నూలు, ఫిబ్రవరి 2: జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన వెరిఫై చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు తహశీల్దార్ల ను ఆదేశించారు..బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించిన దరఖాస్తుల వెరిఫికేషన్ అంశంపై డిఆర్వో తహసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535 లో ఉన్న అన్ని నిబంధనల ప్రకారం దరఖాస్తులను వెరిఫై చేయాలన్నారు..సమాచార శాఖ నుండి 368 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులతో పాటు అందుకు సంబంధించిన జాబితాను ఆయా మండలాలకు పంపడం జరిగిందని, ఆ మేరకు వెరిఫికేషన్ చేసి నివేదికను పంపాలని డి ఆర్ వో తహసీల్దార్లను ఆదేశించారు..సమావేశంలో ఆర్ డి ఓ హరిప్రసాద్ సమాచార శాఖ ఉపసంచాలకులు జయమ్మ, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, తహసీల్దార్లు రమేష్, విజయశ్రీ, శివ రాం, జయన్న తదితరులు పాల్గొన్నారు..

# సంపాదకీయం

శనివారం 03-02-2024

## అభివృద్ధి అన్నది..ఓ అందమైన అబద్ధం !

గతంలో భారత్ వెలిగి పోతోతందంటూ బిజెపి నేతృత్వంలోని అటల్ ప్రధానిగా ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొట్టింది. ఆ తరవాత ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలయ్యింది. తరవాత పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారం లోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. భారత్ వెలిగిపోలేదు..దేశం అభివృద్ధిలో ముందుకు సాగడం లేదు. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని నిర్మలా సీతారామన్ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ధి పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొం దన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు.

## యువత వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న పట్టణ సీఐ రమేష్ బాబు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 02 విభారె న్యూస్ : యువత వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని స రమేష్ బాబు అన్నారు. విశ్వ మానవ సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి నుండి గ్రామోత్సవం నాలుగుల కూడలి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ వివేకానందుని జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ ర్యాలీలో పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, త్రినేత్ర మోహన్ రెడ్డి, పట్టణ ఎస్ఐలు వెంకటరెడ్డి, షేక్ నగీనా, వివేకానంద విశ్వ మానవ సేవా సమితి అధ్యక్షులు శివప్రసాద్, ఉపాధ్యక్షులు వర్ధనచారి, చిరంజీవి ,నారాయణ గౌడ్ హరి, మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రనాథ్ రెడ్డి పై ఫైర్ అయిన అఖిల ప్రియ.

నంద్యాల జిల్లా :-02-01-2024,పత్రికలో వచ్చిన ఆర్టికల్ ఫ్యాక్షన్ గడ్డ పై అవినీతి అని రాస్తే అంత అవేశంగా ప్రెస్ మీట్ పెట్టి నీ పరువు నువ్వే తిసుకున్నవు.ఆళ్ళగడ్డ లో ఎన్ని అన్యాయాలు జరిగిన ప్రెస్ మీట్ పెట్టని ఎమ్మెల్యే విలేకర్ల ను కోసం ప్రెస్ మీట్ పెట్టి తిట్టాడు.విలేకర్ల కు ఎమ్మెల్యే మర్యాద ఇవ్వకుండా ఇవ్వడం దారుణం.శ్రీశైలం లో ఎమ్మెల్యే అనుచరులు విలేకర్ల ను దాడి చేసినప్పుడు ఎవ్వరూ నోరు మెదపలేదు.వాస్తవాలు రాస్తే డిఫార్మేషన్ వేస్తే కోర్టుల చుట్టూ తిరుగుతారు అని ఎమ్మెల్యే బెదిరిస్తున్నాడు.ఆళ్ళగడ్డ లో మైనర్ బాలికపై రేప్ కేస్ విషయం పై ఎమ్మెల్యే నోరు ఎందుకు విప్పలేదు.కోవెలకుంట్ల రోడ్డు లో ఎకరా పైనా ఉండే భూమి మీరు లాక్కోలేదా.ఆళ్ళగడ్డ పట్టణంలో ఒక మైనార్టీ స్థలం విషయంలో మీరు చేతులెత్తేశారు.సబ్ స్టేషన్ లో ఉద్యోగం ఇప్పిస్థానాన్ని డబ్బులు తీసుకొని మీరు మోసం చేయలేదా.రుద్ర వరం లో స్థలం విషయం లో ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించాలేదా.ఖీలిబ వాటర్ వర్క్స్ కంట్రాక్టర్ మీకు నెల నెలామీకు డబ్బులు ఇవ్వలేదా.ఆళ్ళగడ్డ లో బియ్యం వ్యాపారి చేసింది వైసిపి కౌన్సిలర్ కాదా.మీ పిఏ తిరుమల లెటర్ లో కూడా వ్యాపారం చేస్తున్నారు .ఆళ్ళగడ్డ మున్సిపాలిటీ లో ఉండే చైర్మన్ సంతకం మీరు ఫోర్జరీ చేయలేదా.ఫిబ్రవరీ 15 వ తేదీ మేము చర్చకు సిద్ధం మీరు సిద్ధమా.మీ దగ్గర ఉన్న మీ మనుషులు ప్రతి పక్షం లో ఉన్న మా పార్టీలో కి వస్తున్నారు.మీ మాటలు వింటుంటే మీ కార్య కర్తలు నవ్వుతున్నారు.విలేకర్ల నీ భేదిరిస్తే ఊరుకునేది లేదు.ఎమ్మెల్యే గారు మీ పరువు ఎప్పుడో పోయింది,కనీసం ఆళ్ళగడ్డ ప్రజల పరువు కాపాడండి.

# పేదల సంక్షేమాన్ని పట్టించుకోని కేంద్రప్రభుత్వం :రేపాకుల శ్రీనివాస్





భద్రాద్రి కొత్తగూడంజిల్లా బ్యురో్,, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం సామాన్య,పేద ప్రజల సంక్షేమం పట్టించుకోకపోవడం దుర్మార్గమని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ లు విమర్శించారు, శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు, ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలందరిని లక్షాధికారుల్ని చేస్తానని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిందన్నారు.కానీ పేద ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ప్రమాదకరమైన విదానాలు అవలంభిస్తోందని విమర్శించారు, పేదలకు ప్రజాపంపిణీ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం నిధులు 31 కోట్లు తగ్గించడం సిగ్గుచేటన్నారు, దేశంలో ఆహార భద్రత చట్టం చేయాలని, ఆహార ధాన్యాలు సన్నబియ్యం,పప్పు ధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువులు కేరళ ప్రభుత్వం వలె పేదలకు అందించి ఆకలి చావులు నివారించాలని వారు డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి బిజెపి ప్రభుత్వ కుట్ర 2లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచకుండ గతేడాది సవరించిన బడ్జెట్ కంటే తక్కువ కేటాయింపులు చేశారని విమర్శించారు,2023-24 సంవత్సరం కేటాయించిన బడ్జెట్లో 87వేల కోట్లతో పాటు మరో 15వేల కోట్ల రూపాయల మేర చేసిన పనికి బకాయిలు ఉన్నాయని తెలిపారు, అంటే మొత్తం లక్ష కోట్ల రూపాయలు కేటాయించి,ఈ సంవత్సరం 86వేల కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదని విమర్శించారు.దీని వల్ల వలసలునివారించడానికి, గ్రామీణ పేదల ఆర్థికతోడ్పాటుకోసంతీసుకువచ్చిన ఉపాధిహామీచట్టంనిరుపయోగంగామారుతుందన్నారు, ప్రతి సంవత్సరం 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని,ప్రతి కుటుంబానికి 200రోజుల పనిదినాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు, ఉపాధి హామీ పనులు లేక పేదలు పనికి దూరమవుతున్నారని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు, పేదలకు ఇంటి నిర్మాణం, ఉద్యోగాలు వంటి హామీలు నెరవేర్చడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు, కార్పోరేట్లకి ఊడిగం చేస్తూ దేశం సంపద దోచి పెడుతూ, దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులు, రైతులు సామాన్య పేదలను అభివృద్ధికి దూరం చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించార.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, జిల్లా నాయకులు సిద్దెల రాములు,కోట బాలక్రిష్ణ,సోల్తి రఘు, రాంబాబు , వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)

కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ-520002.పత్రికా ప్రకటనతేదీ: 02.02.2024రైతుల ప్రత్యామ్నాయ ప్లాట్ల కేటాయింపుపై అపోహలు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ) పరిధిలో భూ సమీకరణ పథకంలో భూములను ఏపీ సీఆర్డీఏ వారికి అప్పగించిన రైతులకు కేటాయించబడిన నివేశన మరియు వాణిజ్య స్థలాలు భూ సేకరణలో ఉన్నందున సంబంధిత రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని ప్లాట్లు భూ సేకరణ పూర్తికాని భూమిలో ఉన్నట్లుగా గుర్తించి రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు పొందాలని నోటీసులు జారీచేయడమైనది. ఈ - లాటరీ ప్లాట్ల కేటాయింపు అంశంలో మాస్టర్ ప్లాన్లో ఎటువంటి మార్పులూ జరగలేదు. గతంలో సీఆర్డీఏ అథారిటీ నిర్ణయం మేరకే తదుపరి చర్యలు తీసుకోవటం జరుగుతుంది. రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్ల కేటాయింపు విషయంలో వారి గ్రామాలలోనే ప్లాట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకోవటం జరిగింది. గతంలో జరిగిన పొరబాట్లను సరిదిద్దేందుకు ప్రత్యామ్నాయ ప్లాట్లను కేటాయించే ప్రక్రియ వేగంవంతం చేసేందుకు గాను ఏపీ సీఆర్డీఏకు ప్రొవిజినల్ అలార్ట్మెంట్ ఆర్డర్ లోని నిబంధన 3 ప్రకారం ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించేందుకు గాను చర్యలు తీసుకోవటం జరుగుచున్నది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ఈ - లాటరీ ప్రక్రియ జరుచున్నది. ఇప్పటికే సంబంధిత భూ యజమానులకు వ్యక్తిగతంగా కాంపిటెంట్ అథారిటీస్ ద్వారా సమాచారం అందించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారికి ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించుటకు ఆన్లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా ఈ - లాటరీ జరుగుతుంది.16 గ్రామాల రైతులకు అందుబాటులో లే అవుట్ ప్లాన్లు అమరావతిలో 16 గ్రామాల రైతులు ప్రత్యామ్నాయ ప్లాట్లు పొందేందుకు ఏపీ సీఆర్డీఏ కాంపిటెంట్ అథారిటీల ద్వారా ఈ - లాటరీ నిర్వహించబడుచున్నది. ఈ - లాటరీకి హాజరయ్యే రైతులకు ఆయా గ్రామాలకు లే అవుట్ ప్లాన్లు విజయవాడలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో లాటరీ సమయంలో అందుబాటులో ఉంచడమైనది. మరియు రైతుల సందేహాలు నివృత్తి చేయడం జరుగుచున్నది. అయిననూ ప్రత్యేకముగా రైతుల సౌకర్యార్థం మరియు వారి సందేహములను నివృత్తి చేయుటకు ఐనవోలు, నేలపాడు, శాఖమూరు, తుళ్లూరు - 1 ఌ 2, అనంతవరం, కురగల్లు -1 ఌ 2, నెక్కల్లు, నిడమర్రు 1 ఌ 2, వెలగపూడి, ఉద్దండరాయనపాలెం, మందడం - 1 ఌ 2, కొండమరాజపాలెం, నవులూరు - 1 ఌ 2, లింగాయపాలెం, వెంకటపాలెం, రాయపూడి - 1ఌ2 గ్రామాల రైతులకు తేదీ: 03.02.2024 (శనివారం) మరియు 04.02.2024 (ఆదివారాల)లో సంబంధిత సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ - లాటరీలో పాల్గొనే రైతులు విజయవాడలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయానికి వచ్చి సందేహాలను అడిగి తెలుసుకోవచ్చు.

## అనుమతులకు మించి అక్రమ నిర్మాణం చేపడుతున్న మాజీ కార్పొరేటర్ పై జోనల్ కమిషనర్ కు పిర్యాదు.

-- పిర్యాదు చేసిన ఆల్ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సభ్యుడు ఉప్పు రామకృష్ణ



కూకట్ పల్లి (విజయ తెలంగాణ న్యూస్): మూసాపేట సర్కిల్ పరిధిలోని మూసాపేట లో మాజీ కార్పొరేటర్ ఇంటి నెం.12-4-73 లో జి.హెచ్.ఎం.సి మంజూరు చేసిన అనుమతులకు విరుధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉప్పు రామకృష్ణ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కు డిప్యూటీ కమిషనర్ కు గురువారం నాడు పిర్యాదు చెయ్యడం జరిగింది. డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పు రామ కృష్ణ మాట్లాడుతూ ఇంటి నెం.12-4-73 లో రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అక్రమంగా మూడో అంతస్తును నిర్మిస్తున్నారని, రోడ్డును ఆక్రమించి అధిక వైశాల్యంలో భవనాన్ని నిర్మిస్తున్నారని ఆరోపించారు. కాలనిలోకి పెద్ద వాహనాల రాకపోకలకు ఈ అక్రమ నిర్మాణం అడ్డుగా ఉందని అన్నారు. కె.పి.ఎం గ్రౌండ్ లో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించే వినాయక, దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలకు ఈ అక్రమ నిర్మాణం వలన అంతరాయం కలిగే అవకాశం ఉందని అన్నారు. ఈ అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కి పూర్తి ఆధారాలతో పిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.



## అంబాజిపేటలో ఫ్లెక్సీ వార్..

### పోటాపోటీగా మూడు పార్టీల ఫ్లెక్సీలు ఏర్పాటు

కోనసీమ,అంబెడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేసారు. మూడు పార్టీల నేతలు అంబాజిపేట నాలుగు రోడ్ల సెంటర్లో ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడంతో వివాదాలు తలెత్తాయి. జనసేన, వైసీపీ, టీడీపీ నేతలు ఒకే చోట ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. పి.గన్నవరం నియోజ కవర్గ వైసీపీ కొత్త ఇంచార్జి విప్పర్తి వేణుగోపాల్ సిద్ధం పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటుచేయగా, సిద్ధం ఫ్లెక్సీ కి ఇరువైపులా జనసేన, టీడీపీ నేతలు ఫ్లెక్సీలు పెట్టారు. జనసేన మేము సిద్ధమే అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు, టీడీపీ సంసిద్ధం అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటుచేసారు. టీడీపీ, జనసేన కలిసి ఉన్నప్పటికీ రెండు పార్టీల నేతలు విడివిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం విశేషం. జిల్లాలో రోజు రోజుకు ఫ్లెక్సీల రగడ పెరుగుతోంది. ఒకరి స్లోగన్ సిద్ధం, ఇంకొకరి స్లోగన్ మేము సిద్ధమే ,,మరొకరి స్లోగన్ సంసిద్ధం. జనాలు అయోమయం అంటూ కామెంట్స్ వస్తున్నాయి. కోనసీమ చాలా సెన్సిటివ్ ప్రాంతం కావడంతో ఫ్లెక్సీల రగడ ఎక్కడకు దారితీస్తోందో అని జనాలు ఆందోళన చెందుతున్నారు.

## చెవిరెడ్డి ఫ్లెక్సీలను చించివేసిన అగంతకులు

ఒంగోలు ఒంగోలులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేసారు. జిల్లా పార్టీ ఆఫీస్, మేరుగ నాగార్జున ఆఫీస్ వద్ద చెవిరెడ్డి ఫ్లెక్సీలు వైకాపా నేతలు ఏర్పాటు చేసారు.అయితే అగంతకులు చెవిరెడ్డి ఫ్లెక్సీలు రాత్రిపూట చించివేసారు. ఫ్లెక్సీలు చించివేతపై జిల్లా వైసీపీలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి బాలినేని వర్గం, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికు జిల్లా బాధ్యతలు అప్పగించడం పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

## అల్లీపురం లో భువనేశ్వరి పర్యటన

ఆత్మకూరు నిజం గెలవాలి కార్యక్రమ లో భాగంగా ఆత్మకూరు మండలం అల్లీపురం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. ఈ సందర్భంగా వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, స్థానిక టీడీపి నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. టీడీపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను తట్టుకోలేక అల్లీపురం గ్రామానికి చెందిన కార్యకర్త కముజుల ఆంజనేయ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో భువనేశ్వరి ఆయన కుటుంబ సభ్యులను కలసి ఓదార్చి, ధైర్యం చెప్పారు. కుటుంబానికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.

## ఐదు కోట్ల నగదు పట్టివేత

నెల్లూరు,సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోలీసులు నిఘా పెంచారు.ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు డివిజన్ పరిధిలో సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు మూడు వేర్వేరు ప్రాంతాల వద్ద ఐదు కోట్ల 13 లక్షల రూపాయల అక్రమ నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నామని గూడూరు డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు. బుదవాడ టోల్ ప్లాజా గూడూరు జాతీయ రహదారిపై మూడు బృందాలుగా తనిఖీలు నిర్వహిస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున నలుగురు వేరువేరు వ్యక్తుల వద్ద 5 కోట్ల 13 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నలుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నామన్నారు.

# ఆ మూడు నియోజకవర్గాలపై గురి

విజయవాడ, ఫిబ్రవరి 2 'వై నాట్ 175'.. వచ్చే ఎన్నికల కోసం సీఎం జగన్ టార్గెట్ ఇది. క్లీన్ స్వీప్ చేసి టీడీపీకి చెక్ పెడతామంటున్నారు. వీటిలో ఆ మూడు నియోజకవర్గాలను మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు సీఎం జగన్. ఆయా నియోజకవర్గాల్లోని ప్రధాన నేతలను ఓడించడం కోసం ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఇంతకీ ఎవరా ముగ్గురు.?ఎక్కడా నియోజకవర్గాలు.?వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావడమే ధ్యేయంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు వైసీపీ అధినేత జగన్. 'వై నాట్ 175' అంటూ అన్ని సీట్లలో పాగా వేస్తామని చెబుతున్నారు. దీనికి తగ్గట్టుగానే అభ్యర్థుల ఎంపికను కూడా పకడ్బందీగా చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో భారీ మెజారిటీ కూడా సాధించాలనేది వైసీపీ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో ఉన్న సీట్లన్నీ ఒక ఎత్తయితే.. ఆ మూడు నియోజకవర్గాలు మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు సీఎం జగన్. ఆ స్థానాల్లో ప్రతిపక్ష అభ్యర్థులను ఓడించడమే కాదు.. భారీ మెజారిటీతో గెలిచేలా టార్గెట్ పెట్టుకున్నారు. ఆ మూడు స్థానాలు కుప్పం, మంగళగిరి, భీమవరం. ఎస్.! ఇక్కడ ప్రత్యర్థ పార్టీల అభ్యర్థుల ఓటమి కోసం ముఖ్య నేతలను సైతం రంగంలోకి దించారు.కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబును భారీ మెజారిటీతో ఓడించాలని సీఎం ఆలోచన.. అందుకే కుప్పంపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. చంద్రబాబుకు కుప్పంలో సొంత ఇల్లు కూడా లేదని పదేపదే ఎద్దేవా చేస్తూ వచ్చారు. కుప్పం అభివృద్ధికి చంద్రబాబు చేసిందేమీ లేదని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కుప్పంలో వైసీపీ తరపున భరత్‌ను చంద్రబాబుపై పోటీకి సిద్ధం చేశారు. స్వయంగా సీఎం జగన్ ఫోకస్ పెట్టడంతో పాటు సీనియర్ మంత్రి పెద్దిరెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. చిత్తూరు జిల్లా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్‌గా ఉన్న పెద్దిరెడ్డి కుప్పంలో గెలుపుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబు హయాంలో కుప్పంకు కనీసం మంచినీరు కూడా ఇవ్వలేకపోయారని.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కుప్పం అభివృద్ధి జరిగిందని విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళుతున్నారు.మరో నియోజకవర్గం మంగళగిరి.. చంద్రబాబు కుమారుడు లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి స్థానంలో కూడా విజయం సాధించేలా వైసీపీ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గత ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణా రెడ్డిపై లోకేష్ ఓటమి పాలయ్యారు. ఈసారి ఆర్కే పార్టీ వీడటంతో గంజి చిరంజీవిని పోటీకి పెట్టారు సీఎం జగన్. బీసీ సామాజికవర్గానికి చెందిన చిరంజీవి.. గతంలో టీడీపీ తరపున పోటీ చేశారు. అయితే నారా లోకేష్‌కు అడ్డుకట్ట వేసి విజయం సాధించేలా చూడాల్సిన బాధ్యతను ఎంపీ విజయసాయిరెడ్డికి అప్పగించారు. ఇప్పటివరకూ గుంటూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్‌లుగా ఉన్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ స్థానంలో విజయసాయిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే సాయిరెడ్డి మంగళగిరి పార్టీ నేతలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఇంతవరకూ మంగళగిరిలో ఒక్కసారి కూడా టీడీపీ గెలవలేదు. ఈసారి కూడా అవకాశం ఇవ్వొద్దని విజయసాయిరెడ్డి నేతలకు సూచిస్తున్నారు.మరో కీలక స్థానం భీమవరం.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో భీమవరంతో పాటు గాజువాకలో కూడా పోటీ చేశారు. ఈసారి కూడా భీమవరం నుంచే బరిలో ఉంటారని సమాచారం. అందుకే కొన్నాళ్లుగా ఈ స్థానంపై వైసీపీ దృష్టి పెట్టింది. ఉమ్మడి గోదావరి జిల్లాల వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి భీమవరం స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇక్కడ వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గ్రంధి శ్రీనివాస్‌కు మళ్లీ టిక్కెట్ ఇచ్చింది వైసీపీ. పవన్ కళ్యాణ్ సామాజికవర్గం ప్రభావం ఈ నియోజకవర్గంలో ఎక్కువగా ఉంటుంది. అందుకే ఏ మాత్రం తేడా రాకుండా గెలుపు కోసం లెక్కలు వేసుకుంటున్నారు వైసీపీ నేతలు. పవన్‌ను మరోసారి ఓడించడం ద్వారా తమ సత్తా చాటాలని అనుకుంటున్నారు. ఈ మూడు స్థానాల్లో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లడం ద్వారా రెండు పార్టీల అధ్యక్షులు, టీడీపీ ముఖ్యనేత లోకేష్‌ను ఓడించేలా వైసీపీ అధిష్టానం ముందుకెళ్తోంది.

# మధ్యంతర బడ్జెట్ తో ఎలాంటి ఉపయోగం లేదు......

**ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ.....**
**?ప్రత్యేక హోదా మాటేమిటి మోదీ.........**
**విశాఖ రైల్వే జోన్ కు 53 ఎకరాలు**
**కేటాయించలేక పోయారు.........**
**సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్.**



అనంతపురం అర్బన్ :కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ లోపభూఇష్టంగా ఉందని బీజేపీ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఏ ఒక్కటీ అమలు జరిగే పరిస్థితి లేకుండా పోయిందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆపార్టీ నాయకులతో కలసి విలేకర్ల సమావేశం ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో ఎవ్వరికీ ఉపయోగం లేని మధ్యంతర బడ్జెట్ను కేంద్రం ప్రవేశ పెట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ పాలనలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 25 వేల కోట్ల మంది ఉన్నత స్థితికి వచ్చారని సాక్షాత్తు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చెప్పడం హాస్యాస్పదమన్నారు.ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ,నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం పదేళ్ళ కాలంలో ఇవ్వాల్సిన 20 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని సూటిగా ప్రశ్నించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత బడ్జెట్లో 60 వేల కోట్లు ప్రవేశపెట్టారని బడ్జెట్ లో ఏ విధమైన మార్పు లేకపోవడం దారుణమన్నారు. రాష్ట్రానికి ప్రధానమైన ప్రత్యేక హోదా ఊసే లేదని దీంతో నూతన పరిశ్రమలు,90 శాతం సబ్సిడీలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిగా రానట్లే నని మండిపడ్డారు.రాయలసీమ,ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబందించిన విభజన చట్టంలో ఉన్న హామీలు తుంగలో తొక్కినట్లేనని విమర్శించారు.జిల్లాకు 50 కోట్లు చొప్పున మూడేళ్లు మాత్రమే ఇచ్చారని రాయలసీమ,ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి జిల్లాకు 2 వేల కోట్ల రూపాయలు ప్యాకేజీ ఇచ్చి విభజన చట్టంలో ఉన్న హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.25 మంది ఎంపిలను ఇవ్వండి కేంద్రం మెడలు వంచి విభజన హామీలు సాధిస్తానని గత ఎన్నికల ప్రచారంలో నమ్మించి ఓట్లు దండుకున్న జగన్ మోహన్ రెడ్డి నేడు 31 మంది ఎంపీలు ఉన్నా పార్లమెంటు ముందు గడ్డి కూడా పీకలేక పోతున్నాడని ధ్వజమెత్తారు. సిఎం జగన్ తనపై ఉన్న సిబిఐ కేసుల నుంచి బయట పడడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బీజేపీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టాడని విరుచుకు పడ్డారు.విశాఖ లో రాష్ట్ర ప్రభుత్వం 53 ఎకరాలు కేటాయించి ఉంటే విశాఖ రైల్వే జోన్ అమలు పరిచేవాళ్ళమని సాక్షాత్తు కేంద్ర మంత్రి చెప్పడంతో రాష్ట్రాభివృద్ధిపై సిఎం జగన్ కు ఎలాంటి బాధ్యత ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు.ఐదేళ్ల కాలంలో రైల్వే జోన్ ఏర్పాటుకు 53 ఎకరాలు ఇవ్వలేకపోయిన సిఎం జగన్ అదే విశాఖలో అంబానికి వందల ఎకరాలు కట్టబెట్టాడని ఏకరువు పెట్టారు. సిఎం జగన్ చెల్లి షర్మిల,తల్లి సునీత ల ఇంటి పోరు ఎక్కువై రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవడం లేదని ఇలాంటి ముఖ్య మంత్రి అవసరం లేదని ఘాటుగా విమర్శించారు.జగన్ హాయాంలో రాష్ట్రంలో అభివృద్ధి ఏమాత్రం లేకపోగా ప్రయోజనాలన్నింటిని కేంద్రానికి తాకట్టు పెట్టాడని విచారం వ్యక్తంచేశారు.ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించిన సెంట్రల్ యూనివర్సిటీ,బెల్ కంపెనీలకు సరిపడా భూమి మంజూరైనా అవి వెనక్కు వెళ్ళడం వైసీపీ ప్రభుత్వ చేతకాని తనమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకు రావాల్సిన అనేక పరిశ్రమలు వెనక్కు వెళ్ళడానికి సీఎం జగన్ కారకుడని విమర్శించారు.మాట తప్పను మడమ తిప్పనని గొప్పలు చెప్పుకునే సీఎం జగన్మోహన్ రెడ్డి ఏఒక్కటీ సాధించలేకపోయాడని దుమ్మెత్తిపోశారు.రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేని ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నా లేనట్లే నని ఆయనను ఇంటికి పేర్కొన్నారు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి,మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజా రెడ్డి,కేశవరెడ్డి,శ్రీరాములు,రాజేష్ గౌడ్,సిపిఐ నగర కార్యదర్శి అల్లిపీర,ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు పాల్గొన్నారు.

# పార్టీ మారే ఆలోచనలో వసంత



విజయవాడ, ఫిబ్రవరి 2 మైలవరం వైసీపీలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. శనివారం ఏలూరులో జరిగే సిద్ధం సభకు నియోజక వర్గం నుంచి కార్యకర్తలు, నేతలను పంపే పనికి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దూరంగా ఉన్నారు. జన సమీకరణ చేసేది లేదని ఆయన పార్ట నేతలకు చెప్పారు. దీంతో వైసీపీ అధిష్ఠానం రంగంలోకి దిగింది. ఎంపీ కేశినేని నాని, నియోజకవర్గ ఇన్‌చార్జి పడమట సురేశ్ బాబుకు బాధ్యతలు అప్పగించి, సిద్ధం సభకు మైలవరం నుంచి భారీగా జన సమీకరణ చేయాలని వైసీపీ అధిష్ఠానం ఆదేశాలు ఇచ్చింది. మైలవరం నియోజకవర్గ ఎంపీటీసీ, జడ్పీటీసీలు, మండల కన్వీనర్లతో కేశినేని నాని, సురేశ్ బాబు సమావేశమయ్యారు. వసంత వైసీపీ వీడనున్నారని ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. తాజా ఘటనలతో మరోమారు ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. వైసీపీలో ఎమ్మెల్యే స్థానాల మార్పుల కారణంగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అధిష్ఠానంపై ఆగ్రహంతో ఉన్నారని సీఎంతో మాట్లాడటానికి కూడా ఆయన ఇష్టపడటం లేదని ప్రచారం జరిగింది. ఇప్పటికే మంత్రి జోగి రమేశ్‌తో విభేదాలు ఉండడం, ఇప్పుడు మరో సమస్య రావడంతో వసంత కృష్ణప్రసాద్ అసంతృప్తితో ఉన్నారు. వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారతారని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది.ఎన్టీఆర్ జిల్లా మైలవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుగా విడిపోయిన నేతలు తన్నులాటకు దిగటంతో క్యాడర్‌లో గందరగోళం ఏర్పడింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే ఇదే నియోజకవర్గంలో సొంత పార్టీకి చెందిన నేతలు గ్రూపులుగా ఏర్పడటం పై జగన్ మోహన్ రెడ్డి సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. స్థానిక శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ ఉండగా, అదే నియోజకవర్గంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఏకైక మంత్రిగా ఉన్న జోగి రమేష్ కూడా జోక్యం చేసుకుంటున్నారు. తన పాత నియోజకవర్గం కావటం, తన తండ్రి ఇతర కుటుంబ సభ్యులు సైతం అదే నియోజకవర్గంలో పార్టీ కోసం ఆవిర్భావం నుంచి కష్టపడటంతో జోగి రమేష్ మైలవరం నియోజకవర్గంపై మనస్సు పెట్టుకున్నారు.అక్కడ జోగి రమేష్ వర్గం ఒకటి ఏర్పడి, స్థానిక శాసన సభ్యుడిగా ఉన్న వసంత కృష్ణప్రసాద్ కు వ్యతిరేకంగా పని చేయటం ఆరంభించారు. ఇది వసంతకు ఇబ్బందిగా మారింది. ఒకే పార్టీలో ఉండి కూడా స్థానిక శాసన సభ్యుడికి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేపట్టటం అదే సమయంలో జోగికి మంత్రి పదవిని కూడా ఇప్పించటంతో వసంత అవమానంగా భావించారు. మైలవరంలో మంత్రి జోగి రమేష్, శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ మధ్య విభేదాలపై ఇరువురు నేతలు బాహాటంగానే కామెంట్స్ చేసుకున్నారు. అయితే ఈ వ్యవహారంపై పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పంచాయితీ కూడా చేశారు. అయినా ఇరువురు నేతలు తమ వైఖరిని మార్చుకోలేదు. అయితే ఇంత జరిగినా హైకమాండ్ జోగి రమేష్ కే అండగా ఉందన్న భావనతో వసంత కృష్ణ ప్రసాద్ పార్టీకి గుడ్ బై చెప్పాలని అనుకునంటున్నట్లుగా తెలుస్తోంది.

# రాజమండ్రి బరిలో కంభంపాటి

రాజమండ్రి, ఫిబ్రవరి2 ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్రంలో రాజకీయం రంజుగా మారుతోంది. రోజుకొక కొత్తపేరు తెరపైకి వస్తుండటంతో సామాన్య కార్యకర్తలతోపాటు కాకలు తీరిన నేతలు సైతం తలలు పట్టుకుంటున్నారు. నిన్నటి వరకు సీటుపై ఉన్న గ్యారెంటీ తెల్లారితే ఉండటం లేదు. అన్న సీటు వచ్చి గెలిస్తే ఆదుకుంటాడని వెనక తిరిగి జేజేలు కొట్టిన అనుచరగణానికి ఏమీ అంతుబట్టడం లేదు. పొత్తులు, ఎత్తులు, కుల సమీకరణాలు బేరీజు వేసుకునిగానీ.. ప్రధాన పార్టీలు సీట్లు కన్ఫర్మ్ చేయడం లేదు. ముఖ్యమైన సీట్లు, పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో కాస్త పెట్టుబడి పెట్టగలిగిన వారి కోసమే అన్వేషిస్తున్నాయి.విశాఖ నుంచి విజయవాడకు మధ్యలో ఎంతో కీలకమైన రాజమహేంద్రవరం లోక్ సభ సీటుపై ప్రత్యేకంగా దృష్టిసారించాయి. తెలుగు దేశం పార్టీకి కంచుకోట అయిన ఈ స్థానాన్ని మరోసారి తమ ఖాతాలో వేసుకునేందుకు అధిష్టానం కీలక పావులు కదుపుతోంది. గతంలో ఇక్కడి నుంచి విజయం సాధించిన పార్టీ సీనియర్ నేత మురళీమోహన్ కుటుంబం ఈసారి ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఆయన కోడలు రూప సైతం ఆసక్తి చూపకపోవడంతో తెలుగుదేశం కొత్త అభ్యర్థిని రంగంలోకి దించింది.చంద్రబాబుకు నమ్మినబంటుగా ఢిల్లీస్థాయిలో చక్రం తిప్పగలిగే నేతగా, అత్యంత వివాదరహితుడిగా ఉన్న మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు ను ఈసారి రాజమండ్రి బరిలో దింపేందుకు తెలుగుదేశం పార్టీ రంగం సిద్ధం చేస్తోంది. ఆర్థికంగానూ, సామాజికవర్గపరంగానూ అధికారపార్టీని ఢీకొట్టాలంటే గట్టి క్యాండెట్ ను నియమించాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ విధేయుడిగా.. అధినేత చెప్పిన పని చెప్పినట్లు చేసి పెడతారని కంభంపాటి రామ్మోహన్‌రావుకు పేరు. కష్టకాలంలో ఎంతోమంది పార్టీని వీడినా జగన్ వంటి నేతల బెదిరింపులకు తలొగ్గక ఎల్లప్పుడూ పార్టీనే అంటిపెట్టుకుని ఉండటం ఆయనకు కలిసొచ్చినట్లు ఉంది. లక్ష్మి ఆటోమైబైల్స్ పేరిట రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వందల సంఖ్యలో బైక్ లు, కార్ల షోరూంలు కలిగిఉన్న కంభపాటి రామ్మోహన్‌రావు ఆర్థికంగానూ మంచి స్థితిమంతుడు కావడంతో రానున్న ఎన్నికల్లో రాజమహేంద్రవరం నుంచి ఎంపీగా ఆయన పేరు ప్రస్ఫుటంగా వినిపిస్తోంది. ముఖ్యంగా వివాదరహితుడిగా ఉండటం, పార్టీలో అందరితోనూ కలుపుగోలుతనంగా ఉండటం ఆయనకు కలిసొచ్చే అంశాలుగా చెబుతున్నారు.ఒకవేళ కంభంపాటి రామ్మోహన్‌రావు కాదనుకుంటే పార్టీ సీనియర్ నేత బొడ్డు భాస్కర రామారావు తనయుడు బొడ్డు వెంకటరమణతోపాటు గన్ని కృష్ణ, శిష్టా లోహిత్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో బొడ్డు వెంకటరమణకే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆయన తండ్రీ భాస్కర రామారావు...తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోనే పనిచేశారు. పెద్దాపురం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారు. వీరి కుటుంబానికి జిల్లాలో రాజకీయంగా మంచి పలుకుబడి ఉండటంతోపాటు రాజమండ్రి లోక్ సభ నియోజకవర్గం వ్యాప్తంగా అనుచరణం ఉంది. ఇప్పుడు తెలుగుదేశంలో ఉన్న చాలామంది నేతలు భాస్కర రామారావు శిష్యులే. దీంతో ఆయను వెంకటరమణ పేరు పరిశీలనలో ఉంది. మరో కీలక నేతలు గన్ని కృష్ణ. శిష్టా లోహిత్ పేర్లు సైతం అధిష్టానం పరిశీలనలో ఉన్నాయి.సిట్టింగ్ ఎంపీ మార్గాని భరత్ ను ఈసారి రాజమండ్రి సిటీ నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా వైసీపీ బరిలో దించుతోంది. గత ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ఫ్యాన్ గాలి వీచినా..రాజమండ్రిలో మాత్రం ఆ పార్టీకి ఉక్కపోత తప్పలేదు. సిటీ, గ్రామీణ రెండు సీట్లు తెలుగుదేశం ఎగరేసుకుపోయింది.

# అసెంబ్లీ సమావేశాలపై గురి..

విజయవాడ, ఫిబ్రవరి 2, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో?ఈసారి పూర్తిస్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.తాజాగా ఏపీ మంత్రివర్గం కూడా భేటీ అయింది. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో? ఉద్యోగాల భర్తీకి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు రెండేళ్లపాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీ డీఎస్సీతో పాటు మరిన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అటవీ శాఖలో 689 పోస్టులు భర్తీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.న్యాయవాదుల సంక్షేమ చట్ట సవరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేచర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిస్కంలకు రూ.1500 కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి ఇవ్వాలని నిర్ణయించింది. డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనీని రద్దుకు అంగీకరించింది. సీఎం జగన్ కుటుంబ సభ్యుల భద్రతకు స్పెషల్ సెక్యూరిటీ కింద 25 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. పాఠశాల విద్యాశాఖలో పలు ఖాళీలను పదోన్నతి, బదిలీల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది.కేబినెట్ నిర్ణయాలను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మీడియాకు వివరించారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి రెండు వారాల పాటు వైఎస్ఆర్ చేయూత పథకం నాలుగో విడత నిధులు విడుదల చేస్తామన్నారు. వచ్చే వారంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఈ నోటిఫికేషన్ లో 6,100 పోస్టులు భర్తీ చేస్తామన్నారు.

## జన స్వరం క్యాలెండర్ ఆవిష్కరణ..



విభారె న్యూస్ ఫిబ్రవరి 2 ఎమ్మిగనూరు..జన స్వరం క్యాలెండర్ ను జనసేన పార్టీ నాయకులు రాహుల్ సాగర్, బజారి నాయుడు కలగట్ల, తిమ్మాపురం గ్రామంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీకి మీడియా పరంగా ఎంతో సహాయ సహకారం అందిస్తున్న పత్రిక జనసవరం అని జనసేన పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం ఎక్కడ జరిగిన పూర్తిస్థాయిలో కవరేజ్ ఇవ్వడంలో జనసరం పత్రిక ముందు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రషీద్ జమప వేరంజి రామాంజనేయులు అశోక ఉరుకుంద లింగప్ప నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణకు భక్తుల విరాళం..



విభారె న్యూస్ ఫిబ్రవరి 2 శ్రీశైలం..02.02.2024 న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,00,100/-లను శ్రీమతి డి.విమలాక్షమామ్మ, ఎమ్మిగనూరు వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది.

## బిజెపి పార్టీ లో పలువురు చేరిక



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 02 . నంద్యాల పట్టణం లో శుక్రవారం నాడు పట్టణంలో గల ఆర్యవైశ్య ప్రముఖ కుటుంబాలు యువత 25మంది బీజేపీ పార్టీ లో చేరారు. వారు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సమక్షంలో బిజెపి పార్టీ లో చేరడమైనదని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర నాథ్ రెడ్డి పట్టణ కార్యదర్శులు లక్ష్మిరెడ్డి పసపుల శివ సాయి, మండలాధ్యక్షులు గురుబ్రహ్మం పాల్గొనడం జరిగింది. పార్టీ లోకి చేరినవాళు ్ళ దుద్దెల శంకర్, మేడం కార్తీక్, సుంకు రమేష్, కొవ్వూరు సుబ్రహ్మణ్యం,సత్యనారాయణ, కూరాకు భరత్, కూరాకు అక్షయ్, చిలమకూరు రవితేజ,గెలివి కిషోర్,లగిశెట్టి నవీన్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్ర లో భుజం మోపిన అభిరుచి మదు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 02 – నంద్యాల జిల్లా గోస్పాడు మండలం ఎస్ కూలూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు హనుమంత రెడ్డి గుండె పోటు తో మృతి చెందారు. విషయం తెలుసిన వెంటనే బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు.అంతిమ యాత్రలో పాల్గొని భౌతిక గాయాన్ని మోశారు. అభిరుచి మధు మాట్లాడుతూ గోస్పాడు మండల బిజెపి పార్టీ నాయకున్ని కోల్పోయామని అభిరుచి మధు అన్నారు .



# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత...



విభారె న్యూస్ ఫిబ్రవరి 02 కర్నూలు జిల్లా ప్రతినిధి.మృతి చెందిన ఎఆర్. హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి 1994 బ్యాచ్ పోలీసుల చేయూత.తోటి బ్యాచ్ పోలీసులు స్పందించి ఆదుకోవడం అభినందనీయం జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్.రూ. 2 లక్షల 12 వేలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేయించిన పోస్టాఫీసు బాండ్ లను బాధిత కుటుంబానికి అందజేత. 1994 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. తిమ్మన్న (హెచ్. సి 177 ) కర్నూలు ఆర్ముడు రిజర్వుడు హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిస్తూ 2023 డిసెంబర్ 15 న గుండెపోటుతో మృతి చెందారు.ఈయనకు 4 గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు పెళ్ళిఅయినది.ఇంకా ఇద్దరు కుమార్తెలకు పెళ్ళి కాలేదు.ఈ సంధర్భంగా తమ తోటి హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించి అండగా నిలిచి ఆదుకునేందుకు 1994 బ్యాచ్ కు చెందిన కర్నూలు ,అనంతపురం, ప్రకాశం ,తిరుపతి, చిత్తూరు, హైదరాబాద్ , నంద్యాల జిల్లాలలో పని చేస్తున్న సివిల్ , ఎఆర్ , ఎపిఎస్పీ పోలీసులు తమ వంతు సహాయంగా సేకరించిన మొత్తం రూ. 2 లక్షల 12 వేల రూపాయలను ఇద్దరు పెళ్ళి కాని కుమార్తెల (ఒక్కొక్కరి పేరు మీదుగా రూ. ఎల్1 లక్ష 6 వేలు) కు పోస్టాఫీసు లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసిన బాండ్ లను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ చేతుల మీదుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు, ఆర్ ఐలు పోతల రాజు, జావేద్ మరియు 1994 బ్యాచ్ పోలీసులు పాల్గొన్నారు.

# మార్చి మూడవ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 02 నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఆర్. వెంకటరమణ అధ్యక్షతనతో శుక్రవారం నాడు , సర్వేలెన్సు అధికారి డాక్టర్ భవాని మరియు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. ప్రసన్న లక్ష్మి గారి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక. పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న వైద్యాధికారులకు పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో డీఎమ్ హెచ్ ఓ డాక్టర్. ఆర్. వెంకటరమణ మాట్లాడుతూ మార్చి నెల 3 వ తేదీన జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమము నందు 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు . డాక్టర్ భవాని మాట్లాడుతూ పోలియో వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది దాని నిర్మూలన ఎలా జరుగుతుంది, పల్స్ పోలియో కార్యక్రమం యొక్క ప్రత్యేకతను గురించి వివరిస్తూ ప్రస్తుతం మన దేశం నందు 1 పోలియో కేసులు కూడా నమోదు కాలేదని తెలిపారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో మార్చ్ 3,4,5 వ తేదీలలో జరుగుతుందని. 3 వ తేదీ బూత్ లెవెల్, 4,5 వ తేదీలలో గృహములను సందర్శించి 0 నుండి 5 సంవత్సరాల లోపు మిగిలిపోయిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయవలెనని వైద్యాధికారులకు సూచించారు .ఈ కార్యక్రమమునకు ప్రోగ్రాం అధికారులు డాక్టర్. కాంతారావు నాయక్, డాక్టర్. జగదీశ్ చంద్రారెడ్డి, డాక్టర్. సునీత డాక్టర్. చెన్నకేశవులు, మరియు డాక్టర్ . రూపేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి మన జగనన్న ప్రభుత్వం

### మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి షేక్. మాబున్నిసా





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 02– నంద్యాల పట్టణము నందు పట్టణ పేదరిక నిర్మూ లన సంస్థ (మెప్మా) వారి ఆధ్వర్యము లో 42, 30, 29, 21 వ వార్డుల యందు శుక్రవారం నాడు వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాలు సంబంధిత కౌన్సిలర్ల అధ్యక్షతనతో నిర్వహించారు. వారు శ్రీమతి షేక్ మాబున్నిసా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట మేరకు నాల్గవ విడత ఆసరా అమౌంట్ సంబంధిత సంఘాలకు విడుదల చేయడం జరుగుతుంది అని తెలియజేసారు. మహిళా అభివృద్ధి ద్వారానే మన కుటుంబ అభివృద్ధి జరుగుతుందని గట్టిగా నమ్మిన వ్యక్తి మన జగనన్న, ప్రభుత్వ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తూ, నామినేషన్ పోస్టులలో మరియు నామినేటెడ్ పనులలో చట్టం చేసి 50 శాతం మహిళల కేటాయించిన ఘనత మన జగనన్నకు మాత్రమే సాధ్యం అని తెలియజేసారు. మన ప్రభుత్వం ద్వారా పొందే లబ్ధితో మీ జీవనోపాదులు మెరుగు పరుచుకొని తద్వారా కుటుంబ ఆదాయ వనరులు పెంచుకోవాలి అని తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీమతి సునీత అమృత్ రాజ్, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ , సంబంధిత వార్డ్ కౌన్సిలర్ లు అయిన శ్రీమతి శిరీష , శ్రీమతి లక్ష్మి దేవి , వార్డ్ ఇంచార్గ్ లు కిరణ్ , శ్రీ రామ చంద్రుడు , శ్రీ అమృత్ రాజ్ , మెప్మా సీఎంఎం భాస్కర్ రెడ్డి, టీ.ఎం.సి. సుజాత, సి.ఓ లు సరళా దేవి, శిరీష, అదేమ్మ, సభిహా , ఆర్.పి లు, సచివాలయ సిబ్బంది మరియు పొదుపు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిప్యూటీ తాసిల్దార్ కి ఘన సన్మానం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– ఫిబ్రవరి 2 జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు గౌడ్ పత్రికా విలేకరుల సమావేశంలో జనవరి 26వ తేదీ రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా నంద్యాల జిల్లా ప్రభుత్వ యంత్రాంగము గుర్తించి ఉత్తమ ప్రశంసా పత్రమును అందజేసిన సందర్భమును పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ పి మధు ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు, వినియోగదారులకు, పార్టీలకు అతీతంగా కుల ఆదాయ సర్టిఫికెట్లు సత్వరమే తయారు చేయించి విద్యార్థులకు ప్రజలకు అమూల్యమైన సేవలు అందించినందుకు నంద్యాల జిల్లా కలెక్టర్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్, నంద్యాల జిల్లా ఎస్పీ, నంద్యాల జిల్లా డిఆర్ఓ ల చేతుల మీదుగా డిప్యూటీ తాసిల్దార్ కి ఉత్తమ ప్రశంసా పత్రమును అందజేసినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆయనను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులుగా మల్లికార్జున స్వామి హాజరయ్యారు. మరియు చాముండేశ్వరి, సూర్య, పద్మావతి, మాధవి లత, వడ్డే సుజాతమ్మ, వనం లక్ష్మీదేవి, ధనుంజయ గౌడు, సోమన్న గౌడు, వంశీకృష్ణ తదితరులు హాజరయ్యారు.



## బిజెపి పల్లెకు పోదాం - కన్వీనర్ల శిక్షణ కార్యక్రమం



భారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 02 – బీజేపీ పార్టీ ప్రతీష్టాత్మకంగా ప్రారంభించిన "గావ్ ఛలో అభియాన్ "(పల్లెకు పోదాం ) ప్రోగ్రాం ఈ నెల 9/10/11 వ తారీకు న ప్రతి గ్రామం లో ప్రతి పట్టణం లో జరగ బోవు కార్యక్రమం నకు ముందుగా గ్రామ స్థాయి మరియు పట్టణ స్థాయి కన్వీనర్ల కు మరియు కో కన్వీనర్లు కు శిక్షణ (వర్క్ షాప్ ) శుక్రవారం గోస్పాడు లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పాల్గొని కన్వీనర్ల కు దిశా నిర్దేశం చేశారు.కేంద్ర ప్రభుత్వ పతకాల గురుంచి గ్రామ ప్రజలకు ఏ విధంగా చేరావేయాలి అని దిశా నిర్దేశం చేశారు.. అలాగే బూత్ స్థాయి పార్టీ బలోపేతం చేయడానికి కావలసిన కార్యాచరణ తెలియజేసారు.. ఈ కార్యక్రమం లో "గావ్ ఛలో అభియాన్ " నంద్యాల జిల్లా కో – కన్వీనర్ తాడి రామక్రిష్ణ రెడ్డి.. గోస్పాడు ప్రోగ్రాం కన్వీనర్ సుబ్బారెడ్డి.. నాగేంద్ర బాబు బీజేపీ పార్టీ మండల కన్వీనర్ మధు గోపాల్.. పార్టీ నాయకులు బాలముని..నక్క నాగేష్.. మౌలాలి.. శ్రీనివాసులు... నవీన్.. నాగ మద్దిలేటి... శీలన్న.. పురుషోత్తం..ఉపేంద్ర రెడ్డి.. సాయి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి ఖోఖో విజేత వందగల్లు సచివాలయం..



కోసిగి, ఫిబ్రవరి 02(విభారె న్యూస్) జనవరి 31వ తేది నుండి ఫిబ్రవరి 3వ తేది వరకు కర్నూలు స్పోర్ట్స్ అధారిటీ ఓట్ డోర్ స్టేడియం నందు నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి పోటీల్లో ఖోఖో విజేతగా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం వందగల్లు సచివాలయం నిలిచింది. అంతకు ముందు గురువారం సాయంత్రం తుగ్గలి, వందగల్లు జట్ల మధ్య హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్లో వందగల్లు సచివాలయం జట్టు విజేతగా నిలచడంతో పాటు కప్పు,ప్రశంసా పత్రం,మెడల్ తో పాటు 60వేల రూపాయల నగదును ఈనెల 5వ తేదిన జిల్లాకలెక్టర్ గారి చేతుల మీదుగా అందజేయనున్నారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి మండల ఇంచార్జీ పి మురళీమోహన్ రెడ్డి ఖోఖో టీం సభ్యులకు,కోచ్ ధర్మారాజుకు అభినందనలు తెలియజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,ఈనెల 6వ తేది నుంచి 9వ తేది వరకు విశాఖపట్నం నందు జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలిచి,గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లోని నైపుణ్యంలో కొదవలేదని నిరూపించాలని వారు కోరారు. అలాగే వందగల్లు గ్రామానికి చెందిన నాయకులు లక్ష్మయ్య,పూర్వ విద్యార్థులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.

## సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

### నిరంజన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 02 ప్రభుత్వ ఆదేశాలను తు.చ తప్పక పాటించి అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సుపరిపాలన అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరిచే పథకాలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సుపరిపాలన అందించడమే లక్ష్యమని అన్నారు . అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. సిబ్బంది అందరినీ కలుపుకొని సమన్వయంతో పట్టణంలో పారిశుధ్యం పై కృషి చేస్తామన్నారు. అభివృద్ధికి ప్రజలు సిబ్బంది , ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. పలువురు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. వివిధ శాఖల సిబ్బంది. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190